నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం నవంబర్ 14, 2024 www.navatelangana.com

కాలయాపనకే మంత్రుల త్రిసభ్య కమిటీ

- ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారూక్ హుస్సేన్

నవతెలంగాణ - మహబూబ్‌నగర్

ఉద్యోగ, ఉపాధ్యాయుల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరితే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా మంత్రులతో త్రిసభ్య కమిటీ వేసి చేతులు దులుపుకున్నదని అల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ పారుఖ్ హుస్సేన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి రాజకీయ నిర్ణయం తీసుకోకుండా అట్టి బాధ్యతను మంత్రులకు ఇవ్వడం సమంజసం కాదని పేర్కొన్నారు. త్రిసభ్య కమిటీ కాలయాపనకే వేసినట్లు ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర బ్యాడ్మింటన్ జట్టు మేనేజర్‌గా ఎల్. రవికుమార్



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

రాష్ట్ర బ్యాడ్మింటన్ జట్టు మేనేజర్‌గా రవికుమార్ ఎంపికకావడంపై మహబూబ్‌నగర్ జిల్లా బ్యాట్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. శ్యాంసుందర్ గౌడ్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, గుద్దేటి శివప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి సాదత్ ఖాన్, విజయ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ లో ఈ నెల 19 నుంచి 25వ తేదీ వరకు జరిగే జూనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ (అండర్-19) చాంపియన్‌షిప్‌లో పాల్గొనే తెలంగాణ బ్యాడ్మింటన్ జట్టుకు జిల్లా కేంద్రానికి చెందిన ఎల్. రవికుమార్ మేనేజర్‌గా నియమితులయ్యారని పేర్కొన్నారు. ఈ మేరకు బ్యాడ్మింటన్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ వారు ఉత్తర్వులు జారీ చేశారు. రవికుమార్ సీనియర్ క్రీడాకారుడిగా పలు రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొన్నారు. తొలిసారిగా ఆయన రాష్ట్ర జట్టుకు మేనేజర్‌గా నియమితులయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు ప్రధాన కార్యదర్శిగా, బ్యాడ్మింటన్ అసోసియేషన్ అఫ్ తెలంగాణకు సంయుక్త కార్యదర్శిగా ఉన్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సర్వేను పరిశీలించిన..
అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



నవతెలంగాణ - నవాబ్‌పేట

నవాబ్‌పేట మండలంలోని పోమాల గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక రాజకీయ కులసర్వే పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి తప్పు ఒప్పులు లేకుండా చూడాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణలోఉండాలని తహసీల్దార్‌శ్రీనివాసులు, ఎంపీడీవో జయరాం నాయక్‌కు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వే ఆన్లైన్ సెంటర్ పరిశీలించి తప్పొప్పులు జరగకుండా ఎంట్రీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోతహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీఓ బద్రు నాయక్ , ఎంఈఓ నాగ్య నాయక్, పంచాయతీ కార్యదర్శి రాజెందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజల డబ్బు ప్రజలకే వినియోగించాలి

- జాయింట్ సెక్రెటరీ తిరుపతయ్య



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్‌ఐసీ ద్వారా కూడా పెట్టిన డబ్బు ప్రజలకే వినియోగించాలని సౌత్ సెంట్రల్ జోనల్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాయింట్ సెక్రెటరీ జీ. తిరుపతయ్య డిమాండ్ చేశారు. బుధవారం ప్రభుత్వ రంగ సంస్థను బలపర్చండి అని నినాదంతో చేపట్టిన కళాజాత హైదరాబాద్ సికింద్రాబాద్ నుంచి జిల్లా కేంద్రానికి చేరుకుంది. న్యూ టౌన్ మల్లికార్జున ఎంటర్‌ప్రైజెస్ చౌరస్తాలో జరిగిన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజల డబ్బు ప్రజలకే వినియోగం కోసం ప్రభుత్వం చొరవ చూపి ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. నేడు దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల మనుగడ ఉనికికే ప్రమాదం ఏర్పడిందని ఆరోపించారు. ఈ సంస్థ ఉద్యోగులందరూ ప్రజలను చైతన్యవంతం చేసి ఈ సంస్థను రక్షించుకునేందుకు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కళాశాల జాత ప్రదర్శనలో వివిధ సంఘాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీ. రాజేశ్వర్ మదిలేటి కర్ణాకర్ గౌడ్ గోవర్ధన్ రెడ్డి రాజేష్ సుజాత ఝాన్సీ రజిత అరుణ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలి

- ఏఈ సంతోష్



నవతెలంగాణ - నవాబ్ పేట

విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని విద్యుత్ ఏఈ సంతోష్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్‌లైన కొల్లూరు సబ్ స్టేషన్ పరిధిలోని అగిరాల ఫీడర్, తీగలపల్లి, గురుకుంట, ఖానాపూర్ ఫీడర్లకు ఉదయం 09గంటల నుంచి మధ్యాహ్నం 01గంటవరకు, అలాగే మధ్యాహ్నం కొల్లూరు వ్యవసాయ ఫీడర్, కాకర్ల పహాడ్, రుక్కంపల్లి ఫీడర్లకు మధ్యాహ్నం 02గంటల నుంచి 06గంటల వరకు మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందుకు గ్రామాల్లోని ప్రజలు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం



నవతెలంగాణ - నవాబ్‌పేట

నవాబుపేట మండల కేంద్రంలో గానుగు ఎరుకలి లక్ష్మమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న జేకే ట్రస్ట్ చైర్మన్ లు నర్సింహ చారి, సుధాకర్ చారి బాధిత కుటుంబ సభ్యులకు ఐదు వేల ఆర్థిక సహాయం చేసి మనోధైర్యాన్ని ఇచ్చారు. లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు . ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ సుధాకర్‌చారి, మాజీ మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఎరుకలి వెంకటయ్య , ఎరుకలి మాసయ్య , ఎరుకలి నరసింహులు, ఎల్చారిమల్లేష్,శ్రీను,కృష్ణయ్య, మల్లేష్,భోగం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన చేపపిల్లలను వదలాలి : మంత్రి

- రిజర్వాయర్లలో 80 నుంచి 100 మిల్లీమీటర్ల చేప పిల్లలను వదలాలని ఆదేశం
- సింగోటంలో తక్కువ సైజు చేపలను వదిలిన అధికారులు
- మత్స్యశాఖ అధికారిని సస్పెండ్ చేయాలని మంత్రికి వినతి



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా నాణ్యమైన చేపలను వదలాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని మత్స్యకారులకు 100 శాతం సబ్సిడీ మీద కృష్ణానదిలో, రిజర్వాయర్లలో, చెరువులలో చేప పిల్లలను వదులుతుంది. అందుకు విరుద్ధంగా నాగర్‌కర్నూల్ జిల్లా అధికారి కాంట్రాక్టర్లు కనుస నల్లో చేప పిల్లలను సరైన పరిమాణం లేదని, సైజు లేవని నాణ్యత లోపాలతో వదులుతున్నారని నవ తెలంగాణలో వార్తలు ప్రచురితమయ్యాయి. అందుకు నిరూ పణగా బుధవారం సోమశిల గ్రామం కృష్ణానది పరివాహక ప్రాంతంలో నాగర్ కర్నూల్ జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఐదు లక్షల చేప పిల్లలను వదిలేందుకు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కలెక్టర్ బాదావత్ సంతోష్ సమక్షంలోనే చేప పిల్లలను పరిశీలించి ప్రభుత్వం నిర్ణయించిన సైజు చేప పిల్లలు లేవని వాటిని వెంటనే రిజెక్ట్ చేయాలని మంత్రి జిల్లా మత్స్యశాఖ అధికారిని రజినికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా నాణ్యమైన చేపలను వదలాలని 100 ఎకరాల పైబడిన రిజర్వాయర్లలో, నదులలో 80 నుంచి 100 మిల్లీమీటర్ల పొడవైన చేపలను వదలాల్సి ఉంద న్నారు. అందుకు విరుద్ధంగా 80శాతం చేప పిల్లలు సరైన సైజులో లేవన్నారు. శాంపిల్‌గా నాలుగైదు పెద్ద చేప పిల్లలను పెట్టారని తెలిపారు. చిన్న కుంటల్లో, చెరువులలో అయితే 25 నుంచి 30 ఎంఎం చేప పిల్లల సైజు వదిలేందుకు సరిపోతాయ న్నారు. వారం రోజుల ముందే కలెక్టర్ వెబ్‌సైట్‌లో ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలన్నారు. కలెక్టర్ వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. సొసైటీ వారి సమక్షంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ప్రభుత్వం నిర్ణయించిన సైజుల వారీగా చేప పిల్లలను వదలాలన్నారు.

సింగోటంలో చనిపోయిన, సైజు లేని చేప పిల్లలు వదిలిన అధికారులు..

మంత్రి జూపల్లి కృష్ణారావు సరైన సైజు లేని, నాణ్యతలేని చేప పిల్లలు వదలొద్దని రిజెక్ట్ చేస్తే మరోవైపు సోమశిలలో ఐదు డీసీఎంలలో వచ్చిన చేప పిల్లలు ఒక డీసీఎంలో మూడు రకాల చేప పిల్లలు 36,399 సింగోటం రిజర్వాయర్లో బొచ్చ 14,559, రోహు 18,199, మిరియాల 3639 వదిలేందుకు వచ్చిన డీసీఎం ఒకే ప్రాంతం నుంచి వచ్చాయి. ఒకే సైజులో ఒకే రకంగా ఉన్న చేపలను మంత్రి మాటలకు విరుద్ధంగా అక్కడ ఉన్న మత్స్యకారులను మభ్యపెట్టి, భయాలకు గురి చేస్తూ చేప పిల్లలను వదిలించుకునే విధంగా అధికారులు ప్రయత్నం చేసి ఆ చేపలను రిజర్వాయర్‌లో వదిలారు. అక్కడికి వెళ్లిన విలేకర్లు వాటిని పరిశీలించగా చనిపోయిన చేప పిల్లలు, సైజు తక్కువగా ఉన్న చేప పిల్లలను నామమాత్రపు కాంటా వేస్తూ రిజర్వాయర్‌లో వదిలారు. వారు కొన్ని రకాల చేపలు పెరగవని మాకొద్దని చెప్తున్నా, వారిని ఏదో రూపకంగా మాయ చేసి అధికారులు వదిలిపె డుతున్నారు. అక్కడ మత్స్యశాఖ అధికారి తప్ప ఇరిగేషన్ అధికారులు ఎవరూ లేరు. భయభ్రాంతులకు గురిచేసి చేపలను వదలడం సరైనది కాదని పలువురు మత్స్యకారుల లీడర్లు వాపోతున్నారు.

జిల్లా మత్స్యశాఖ అధికారిని సస్పెండ్ చేయాలని మంత్రికి వినతి..

నాగర్‌కర్నూల్ జిల్లా మత్సశాఖ అధికారిని సస్పెండ్ చేయాలని బుధవారం సోమశిల గ్రామంలో కృష్ణానదిలో చేపలు విడిచి ఎందుకు వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు మత్స్యకారులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యశాఖ జిల్లా అధికారిని చెరువులలో రిజర్వాయర్లలో కాంట్రాక్టర్ జిల్లా అధికారిని కుమ్మక్కై ఉంటుందని అనుమానంతో తక్కువ చేప పిల్లలను వదులుతూ సంగాల మధ్యల చిచ్చులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ సరైన చేప పిల్లల సైజులు ఇవ్వకుండా మత్స్యకార సంఘాలను భయభ్రాంతుల గురి చేస్తున్నారన్నారు. ఇలాంటి వారిపై విచారణ జరిపించి ఆమెను సస్పెండ్ చేయాలని మత్స్యకారులు మహేష్, కురుమూర్తి, చంద్రు, శ్రీనివాసులు, కురుమయ్య, పురుసురేందర్ జితేందర్ తదితరులు తెలిపారు.

కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆన్‌లైన్ ప్రొక్యూర్మెంట్ మేనేజ్మెంట్ సిస్టంలో రైతుల వివరాలు వెంటనే నమోదు చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం మహబూబ్ నగర్ రూరల్ మండలం కోట కద్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మన్యంకొండ స్టేజి వద్ద ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం కొనుగోళ్ల వివరాలు తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు, సరైన తేమ శాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లుకు పంపించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఓపీఎంఎస్‌లో నమోదు చేసి 48 గంటల్లో రైతులకు చెల్లింపులు చేయాలని పౌర సరఫరాల శాఖ డీ.ఎం ను ఆదేశించారు. సన్న ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు బోనస్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు పౌర సరఫరాల సంస్థ డీ. ఎం.ఇర్ఫాన్, జిల్లా సహకార అధికారి శంకరా చారి, సహకార అడిట్ అధికారి టైటస్ పాల్ తదితరులు ఉన్నారు.

కులగణన పేరుతో వ్యక్తిగత వివరాలను సేకరించడం..
బీసీలను దగా చేయడమే

- బీసీ జాగృతి సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్‌కుమార్



నవతెలంగాణ - జడ్చర్ల

సమగ్ర కుటుంబ సర్వే పేరుతో వ్యక్తి గత విషయాలను సేకరించడం బీసీలను దగా చేయడమేనని బీసీ జాగృతి సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్ అన్నారు. బుధవారం జడ్చర్ల పట్టణంలోని మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో బీసీ జాగృతి సేన ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి, గొడుగు నరసింహులు మాట్లాడుతూ సమగ్ర కుల గణన చేపడతామని, సమగ్ర కుటుంబ సర్వే పేరుతో వ్యక్తి గత విషయాలను సేకరించడం బీసీలను దగా చేయడమేనని అన్నారు. బీసీలను మరచి మూసి పైదృష్టి పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు.. డిసెంబర్ నెల చివరి నాటికి సమగ్ర కుల గణన గణంకాలను బహిరంగంగా ప్రకటించి, జనాభా దామాషా నిష్పత్తిన స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలలో కూడా, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలతో ఓటు బ్యాంకు రాజకీయ డ్రామాలాడితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి ఘోర పరాభవం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీసీ జాగృతి సేన మండల ప్రధాన కార్యదర్శిగొడుగు నర్సిములు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్ జిల్లా నాయకులు కుర్వ గడ్డపల్లి గోపాల్, మండల కార్యదర్శి, సురభిరఘు, నియోజకవర్గ కార్యదర్శి రామస్వామి ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, శివశంకర్, పాత బజార్ రాము, కురువ గడ్డపల్లి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రారం పల్లె దవాఖానాను పరిశీలించిన డీఐఓ



నవతెలంగాణ - నవాబ్‌పేట

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నవాబుపేట పరిధిలోని రుద్రారం ఉప కేంద్రాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డాక్టర్ పద్మ బుధవారం తనిఖీ చేశారు. ప్రపంచ నిమోనియా దినోత్సవం సందర్భంగా డాక్టర్ పద్మజా మాట్లాడుతూ నిమోనియా అనేది ఎక్కువగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు, 60 సంవత్సరాలు దాటిన ముసలి వారిలో ఎక్కువగా వస్తుందని అన్నారు. ఇది బ్యాక్టీరియా లేక వైరస్ కారణంగా సంభవిస్తుందని, ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో 15 శాతం పిల్లలు మరణాలు ఉండటం భయపెట్టే అంశంగా ఉందన్నారు. అందుకే పిల్లలందరికీ వ్యాక్సినేషన్ చేయాలని, ఆరు నెలల వరకు తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని, పొగకు దూరంగా ఉండాలని సూచించారు. రోగులకు టీకాలను సకాలంలో వేయాలని సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫిక్ మాట్లాడుతూ నిమోనియాను త్వరగా గుర్తించి చికిత్స ప్రారంభిస్తే నయమైతుందని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని కార్యక్రమాలకు సంబంధించిన డీఐఓ రిజిస్టర్ లను తనిఖీ చేసి సంతృప్తి చెందారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పీ బి శ్రీజ, సూపర్‌వైజర్‌లు రమేష్ , జయశీల, స్థానిక ఏఎన్ఎం రజిత , ఆశా కార్యకర్తలు , రోగులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ - నవాబ్‌పేట

మండలంలోని నవాబ్ పేట, గురుకుంట, చౌదూర్ గ్రామాల ఇందిరా క్రాంతి పథకం మహిళా గ్రామ సమాఖ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొను గోలు కేంద్రాలను డీసీసీమాజీ అధికార ప్రతినిధి దుశ్యంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యం అమ్మాలని సూచించారు. రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని సరసమైన ధర ఇస్తుందని తెలిపారు. దళారులకు ధాన్యం అమ్మితే ఎన్నో రకాలుగా మోసం చేసి నిండా ముంచుతారని అన్నారు. సన్న వడ్లకు రూ.500లు బోనస్ సహా ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మం డల కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్రయ్య , వ్యవసాయ అధికారి కృష్ణ , కిషోర్ , ఏపీఎం జీవరత్నం , మార్కెట్ యార్డు కార్యదర్శి రమేష్ , బంగ్లా రవి , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు యాదవ్ , కాబోయే మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం , ముదిరాజ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ , హజహర్ అలీ , నవాజ్ రెడ్డి , కోట్ల రాజేష్, నీల్య నాయక్ , వెంకటేష్ గౌడ్ , కొల్లి నర్సింహులు , హమీద్ మహేక్ , రవీందర్ రెడ్డి , చిర్ర సత్యం, శివ కుమార్ , దేవని ఆనంద్, నీలకంఠ మల్లేష్ యాదవ్ , నర్సింహులు , మహిళా మండల అధ్యక్షురాలు బాలమణి , సెక్రటరీ పద్మ, సీసీలు కాంచన , రామాంజనేయులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు , ఏఈఓ లు , మహిళా సంఘాల సభ్యులు , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరిని పరామర్శించిన దుష్యంత్‌రెడ్డి



నవతెలంగాణ - నవాబ్‌పేట

నవాబ్‌పేట మండల ఆంధ్రజ్యోతి దినపత్రికలో పనిచేసే విలేకరి వెంకటయ్యను ఎన్మన్ గండ్లలోని తన నివాసంలో మాజీ డీసీసీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షులు వాజీద్ మహేక్ కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం పరామర్శించారు. శనివారం జడ్చర్లలో జరిగిన రోడ్డు ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.వెంకట య్యకు మనోధైర్యాన్ని ఇచ్చారు. కొన్ని రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని సూచి ంచారు. పరా మర్శించిన వారిలో నాయకులు హమీద్ మహేక్, ఉమ్మర్ ఉన్నారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

నవతెలంగాణ - నవాబ్‌పేట

అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన మం డల కేంద్రంలో బుధ వారం చోటు చేసు కుంది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉ న్నాయి.. మండల కేంద్రానికి చెం దిన ఎరుకలి గానుగ మల్లేష్ తండ్రి జంగయ్య (32) మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని కుటుంబాన్ని పట్టిం చుకోకుండా ఉండటంతో భార్య ఎరుకలి లక్ష్మి ఏ(రేణుక) (30)పదే పదే ప్రశ్నిస్తుందని ఇంట్లో తలపై కట్టెతో కొట్టి చంపా డని మృతురాలి అన్న ఎరుకలి నగేష్ గ్రామం జాజర్ పల్లి మద్దూర్ మండలం పోలీ సులను ఆశ్రయి ంచారు. ఆమెకు కు మార్తె, కుమారుడు ఉన్నారు. ఈ సంద ర్భంగా నగేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.



నూతన సర్వీస్‌లపై అవగాహన కలిగి ఉండాలి

- ఈడీఎం విజయ్ కుమార్



నవతెలంగాణ - నర్వ

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు సులభ తరంగా సేవలను అందించేందుకు మీ సేవలలో తీసుకు వస్తున్న నూతన సర్వీసులపై ప్రతి మీసేవ నిర్వా హకులు అవగాహన కలిగి ఉండాలని నారా యణపేట జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ విజయ్ కుమార్ సూచించారు. ఈఎస్డీ కమిషనర్ ఆదేశాల మేరకు.. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిధిలోని అన్ని మీ సేవా కేంద్రాల నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సేవా కేంద్రాల నిర్వాహకులు ప్రజలకి మెరుగైన సేవలు అందించాలని,ప్రతీ మి సేవ కేంద్రం లో అన్ని రకాల సర్వీసులు అందించేందుకు ప్రజలకి అందుబాటులో ఉండాలన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం సేవ లకు ప్రజల నుంచి రుసుం తీసుకోవాలని, అధి కంగా వసూలు చేస్తే చర్యలు తీసుకోవడం జరు గుతుందన్నారు.ఈ సమావేశంలోడీఎం రామ్మో హ న్, జిల్లాలోని అన్ని మీ సేవా కేంద్రాల నిర్వా హ కు లు మహమూద్, కమ్రుద్దీన్,

ఎం శంకర్, భీమ్ రాజు, బాలరాజు, అనిల్ కుమార్, బి రవి కుమార్,మల్లేష్, రాయుడు, శ్రీధర్ గౌడ్, వెంకట రాంరెడ్డి, శ్రీనివాస్, అంజి తో పాటు ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
గురువారం నవంబర్ 14, 2024 www.navatelangana.com

న్యుమోనియా నియంత్రణపై అవగాహన: డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-వనపర్తి రూరల్

నిమోనియా వ్యాధి నియంత్రణపై జిల్లాలో ఈనెల 12 నుండి ఫిబ్రవరి 28 వరకు సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, పరిపాలనాధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పరిమళ బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సామాజిక అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆరోగ్య కార్యకర్త , ఆశా కార్యకర్త వారి పరిధిలో ఉన్న ప్రతి ఆవాస గృహాన్ని సందర్శించి నిమోనియాపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. దగ్గు, జలుబు, జ్వరం, శ్వాస కోశ, పోషకాహార లోపం గల పిల్లలను గుర్తించి వారిని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం పంపిస్తారన్నారు. అవసరమైతే మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తరలించి నిపుణులైన వైద్యులచే చికిత్స అందిస్తారని తెలిపారు. పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు పట్టడం ద్వారా, వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించడం ద్వారా , కాలుష్య నివారణ చర్యలు చేపట్టడం ద్వారా శిశువుకు నిమోనియా రాకుండా అరికట్టవచ్చాన్నారు. అన్ని ఉప కేంద్రాలు మరియు గ్రామాల్లో బుధ, శని వారాల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నిమోనియా టీకాలు తీసుకొని పిల్లలను గుర్తించి ఆరువారాలు, 14 వారాలు, తొమ్మిది నెలల తర్వాత పీవీసీ వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు.

రైతులకు మద్దతు ధర కల్పించాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

రైతులు పండించిన వరి, వేరుశనగకు మద్దతు ధర ప్రకటించాలని బుధవారం వ్యవసాయ మార్కెట్ యార్డులో బీఆర్ఎస్ నాయకులు ఆందోళనే చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వేరుశనగ క్వింటాలకు 7000 పైబడి ఉండేదని నేడు 5300 కి కొంటున్నారని రైతులు విత్తనాలను కొనేటప్పుడు 12 వేల నుండి 18 వేల వరకు అమ్ముతున్నారని మేము పండించిన పంట ఇంత తక్కువ ధరలో తీసుకొని తిరిగి మాకు అంత పెద్ద రేటుకు అమ్ముతున్నారు ఇది ఎక్కడి అన్యాయమని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వకుంటే రైతులకు లక్షలలో నష్టం వాటిల్లుతుందని ప్రభుత్వం అధికారులతో చర్చించి రైతులకు నష్టం జరగకుండా మద్దతు ధర కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ విజయకుమార్ ,సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి , వాసుదేవ రెడ్డి, మాణిక్యం ,పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరిగితే చర్యలు

- పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ వీఎస్ఎన్వీ.ప్రసాద్



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న వీఎస్ఎన్వీ.ప్రసాద్

నవతెలంగాణ-మదనాపురం

ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ వీఎస్ఎన్వీ.ప్రసాద్ హెచ్చరించారు. బుధవారం ఆయన మదనాపూరం మండల కేంద్రంతో పాటు తిర్మలయపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలతో పాటు, కొత్తకోటలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి.వెంకటేశ్వర్లుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం ఆరబెట్టాకనే మ్యచర్ ద్వారా ఎంపిక చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం రికార్డులు సరిగ్గా వాడుతూ పొందుపరచాలన్నారు. ట్రాన్స్పోర్ట్, పేమెంట్లపై తగిన జాగ్రత్త వహించాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలిచి ఐకెపి ఏపీఎం కృష్ణవేణి,సెంటర్ల ఇంచార్జీలను పలు అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుగురు గోదామును సందర్శించి ధాన్యం నిల్వకు ఉన్న అవకాశాలు, నిల్వలను పరిశీలించారు. ఆయన వెంట సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, తహసీల్దార్ అబ్రహాం లింకన్, ఐకెపి జిల్లా అధికారిణి రేణుక, ఏవో గాయత్రి, ఏఈఓ అనిత తదితరులు ఉన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

- ఎస్పీ రావులగిరిధర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ, హాజరైన విద్యార్థులు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రుల ఆశయాలకనుగుణంగా ఇష్టమైన రంగాల్లో రాణించాలని ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థులకు సూచించారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర డిగ్రీ, పీజీ కళాశాలలో భారత ప్రభుత్వం యువజన సర్వీసులు,క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం, మై భారత్ మరియు నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలైన డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిసలు కావడంతో వారి భవిష్యత్తు నిర్వీర్యమవుతోందన్నారు. మత్తులో విచక్షణ కోల్పోయి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం గంజాయి వాడకం, విక్రయాలు కూడా పెరిగాయన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు క్షేత్రస్థాయి నుండి పోలీసు అధికారులు సమాచార వ్యవస్థను మరింత పటిష్ట పరుస్తున్నామన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా లక్ష్యం వైపు దృష్టి మళ్లిస్తే అనుకున్న వాటిని సాధించగలరన్నారు. కళాశాల స్థాయిలోనే విద్యార్థులు పేడదోవ పడుతున్నారని అనవసరంగా చెడు అలవాట్లకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మీ సంక్షేమం కోసం పోలీసుల సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మత్తుపదార్థాలకు బానిస కాకూడదని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి, ఎన్ వై కే ఎస్ జిల్లా యోజన అధికారి కోటా నాయక్, ఎస్ఐ సునీత, వైస్ ప్రిన్సిపాల్ కే.ఉమా, అధ్యాపకులు ధాంసింగ్, వెంకట్రెడ్డి, చంద్రశేఖర్రెడ్డి, సునీత, రాఘవేంద్ర, నాగలక్ష్మి, నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు అరవింద్, సభ్యులు, శరత్, కళ్యాణ్, కార్తీక్, మహేష్, ప్రవీణ్, భీమేశ్వర్, పవన్కళ్యాణ్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

- కొండా ప్రశాంత్‌రెడ్డి



కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ -మదనపురం

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వడ్లను కొనుగోలు చేయాలని దేవరకద్ర నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జీ కొండా ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మదనాపురం మండలం అజ్జకొలు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే వరి కొనుగోళ్ల ప్రారంభించి రూ.500 అదనంగా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐకేపీ సెంటర్లు ప్రారంభమై వారం రోజులు గడుస్తోందని, ఇప్పటివరకు లక్షకు పైగా సంచులు అవసరం ఉన్నప్పటికీ 5వేల సంచులు మాత్రం వచ్చాయని అధికారులు చెప్పారన్నారు. కానీ వాటిని రైతులకు ఇవ్వకుండా అధికార పార్టీ నేతలు తమకు అనుకూలమైన వారికి ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు. 14శాతం మ్యాచర్ వచ్చినా ధాన్యం కొనుగోలు చేయలేదన్నారు. వెంటనే వరి కొనుగోలు ప్రారంభించకపోతే రైతుల పక్షాన ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మండల అధ్యక్షుడు వంగూర్ రామకృష్ణారెడ్డి, రాజశేఖర్, దేవరకద్ర మండలాధ్యక్షుడు కృష్ణంరాజు, భూత్పూర్ అధ్యక్షుడు వడ్డెరాజు, సంజీవ్ కుమార్, తిరునాయపల్లి కుర్మన్న, రవి కుమార్,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ -పెబ్బేర్

పెబ్బేరు మండలం సూగూరు గ్రామానికి చెందిన ఎర్రవాటి ఎల్లమ్మ మృతి చెందగా విషయాన్ని పెబ్బేరు మార్కెట్ డైరెక్టర్ నరసింహనాయుడు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగాచ ఆయన ఎమ్మెల్యే తుడిమేఘారెడ్డికి వివరించగా వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయం పంపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పెబ్బేర్ మార్కెట్ డైరెక్టర్ నరసింహనాయుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి, వెంకటేష్ సాగర్ ,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'హరితం'పై వేటు..



- తీగలకు అడ్డొస్తున్నాయంటూ 150 చెట్లు నరికివేత
- స్తంభాలు ఏర్పాటు చేసేటప్పుడు కనిపించలేదా అని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు
- ప్రజా ధనం వృధాపై ఆగ్రహం

పర్యావరణ పరిరక్షణ.. పచ్చదనం కోసం ప్రజా ధనంతో నాటిన మొక్కలు ఏపుగా ఎదిగి రహదారి పక్కన నీడనిస్తూ.. పచ్చదనంతో అలరిస్తున్నాయి.. కానీ అవి తీగలకు అడొస్తున్నాయంటూ విద్యుత్ శాఖ సిబ్బంది నేల వాల్చారు.. స్తంభాల ఏర్పాటు కంటె ముందే నాటిన మొక్కలు తీగలకు అడ్డొస్తాయని విద్యుత్ శాఖ అధికారులకు తెలువదా అని జనం ప్రశ్నిస్తున్నారు.. ముందు చూపు లేక పోవడం వల్లే వేల రూపాయలు ఖర్చు చేసి సంరక్షించిన చెట్లపై గొడ్డలి వేటు వేసి పచ్చదనాన్ని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ- వీపనగండ్ల



వీపనగండ్ల తూంకుంట మధ్య నరికి వేసిన చెట్లు

గత ప్రభుత్వం పచ్చదనం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా వీపనగండ్ల మండల కేంద్రం నుంచి తూంకుంటకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన పెంచిన చెట్లను విద్యుత్ శాఖ అధికారులు నరికి వేశారు. ఐదు సంవత్సరాల క్రితం గ్రామపంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు వందలాది మొక్కలు నాటారు. వాటిని వేలది ప్రజాధనం ఖర్చు చేసి సంరక్షించడంతో అవి వృక్షాలుగా మారి బాటసారులకు నీడనివ్వడంతో పాటు పచ్చదనంతో అహ్లాదాన్ని పంచుతున్నాయి. కాగా గత సంవత్సరం విద్యుత్‌శాఖ అధికారులు వీపనగండ్ల సబ్ స్టేషన్ నుండి తూముకుంట వరకు రోడ్డుపక్కన స్తంభాలు పాతి చెట్ల మీదుగా 11కేవీ వైర్లు తీసుకెళ్లారు. ప్రస్తుతం చెట్లు పెద్దవి కావడంతో వాటి కొమ్మలు విద్యుత్ తీగలకు తగిలి విద్యుత్ సరఫరాలో నిలిచిపోతుందని ఆశాఖ అధికారులు సుమారు 150 చెట్లను నరికి వేయించారు.



నరికి వేయకు ముందు..


హరితహారంలో నాటేందు కోసం ఒక్క మొక్కకు నర్సరీల్లో పెంచిన నాటి నుంచి వేలది రూపాయలు ఖర్చు చేస్తే విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంగా చెట్లు నరికేసి ప్రజాధనాన్ని నేలపాలు చేశారని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలకు తగిలే కొమ్మలను తొలగించకుండా పూర్తి చెట్టునే నరికి వేయడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు కంటే ముందు మొక్కలను నాటారని వాటిని గమనించి స్తంభాలు పాతి వైర్లు ఏర్పాటు చేస్తే ప్రజాధనం వృధా అయ్యేదికాదంటున్నారు. ముందు చూపు లేకుండా స్తంభాలను ఏర్పాటు చేసిన అధికారులు పచ్చదనాన్ని నాశనం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వివరణ కోరాం

- శ్రీనివాసరావు, ఎంపీడీఓ

చెట్ల నరికివేత పై ఎంపీడీవో శ్రీనివాసరావును వివరణ కోరగా విద్యుత్ శాఖ అధికారులు చెట్లను నరికి వేయడం తన దృష్టికి వచ్చిందని ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏఈ ని వివరణ కొరినట్లు తెలిపారు.

19.58 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సురభి

నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి జిల్లాలో 2025 సంవత్సరంలో వన మహోత్సవం కార్యక్రమంలో 19.58 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయా లని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్ని శాఖలకు లక్ష్యాలను కేటాయిస్తూ మొక్కలు నాటే ముందు, నాటిన తర్వాత ఎలా ఉండేది అనేది ఫోటోలు తీయాలని సూచించారు. ప్రతి గ్రామం ముఖ ద్వారం, గ్రామ చివర రోడ్డు పక్కన , పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, ప్రభుత్వ భవనాలు, లే అవుట్ ప్లాట్లు, విద్యాలయాల్లో అవసరమైన మేరకు మొక్కలు నాటేందుకు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీల్లో అందమైన మొక్కలు నాటేందుకు ప్రణాళికలు చేయాలని వనపర్తి లోనే లక్ష మొక్కలు నాటేందుకు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. అటవీ శాఖ ద్వారా మూడు లక్షల మొక్కలు నర్సరీ ద్వారా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి పి. ఉమాదేవి, డీపీఓ సురేష్, జెడ్పి సీఈఓ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏకో పార్కును సుందరంగా తీర్చిదిద్దాలి

వనపర్తి పట్టణంలోని ఏకో పార్కును సుందరంగా తీర్చి దిద్దేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో అటవీ సంరక్షణ, గిరిజనుల పోడు పట్టాల సమస్యలు, రెవెన్యూ అటవీ శాఖ భూ వివాదాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏకో పార్కులో ప్రజలు సేద తీరేందుకు, వ్యాయామం, ఉదయం నడకకు ఓపయోగ పడే విధంగా మౌలిక సదుపాయాలతో పాటు సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ఇవ్వాలని అటవీ శాఖ అధికారిని సూచించారు. పోడు పట్టాల కోసం గత సంవత్సరం 3,214 దరఖాస్తులు చేసుకోగా ఎఫ్.ఆర్.సి ద్వారా 676 దరఖాస్తులు ఆమోదించి జిల్లా కమిటీకి నివేదించగా 311 దరఖాస్తులు జిల్లా కమిటీ ద్వారా ఆమోదించి 364 దరఖాస్తులు తిరస్కరించినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వనపర్తి మండ లంలోని దత్తయపల్లి నుండి ముందరి తాండా వరకు, అంజనగిరి తండాకు సీసీ రోడ్డుకు అటవీ శాఖ అనుమతి లభించినట్లు తెలిపారు. కర్నే తండా, దత్తయపల్లి, దొంతికుంట తండా పరిధిలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి స్థలం విషయంలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, షెడ్యూల్డు తెగల సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 3 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు


ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించే గ్రూప్ 3 పరీక్షలను జిల్లాలో అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. గ్రూప్ 3 పరీక్షల నిర్వహణపై బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పి. మహేందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ వనపర్తి జిల్లాలో 8312 మంది అభ్యర్థులకు గాను 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్ష నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-వనపర్తి

మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ వి.ఎస్.వి ఎస్. ప్రసాద్ సూచించారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు తో కలిసి జిల్లాలోని రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులు, మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లు ఏఎఫ్‌సిఐ కి ఇవ్వాల్సిన ధాన్యం ఇవ్వకుండా భారీగా డిఫాల్టర్లు కావడం, తెలంగాణ సోనా బియ్యానికి దేశం లోని ఇతర రాష్ట్రాలతో పాటు అంతర్జాతీయంగా మంచి డిమాండ్ పెరగడంతో ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకురావడం జరిగిందన్నారు. మిల్లర్లకు వరి ఇవ్వడానికి బ్యాంక్ గ్యారంటీ కోరుతుందని ఇది నాలుగు భాగాలుగా విభజించడం జరిగిందన్నారు. గత సీజన్ లో ధాన్యం బాగా ఇచ్చిన వారి నుండి 10 శాతం, మిగిలిన వారికి 20, 25 శాతం బ్యాంక్ గ్యారంటీ అడగడం జరుగుతుంది అన్నారు. పూర్తిగా ఇవ్వని డిఫాల్టర్లకు వరి ఇవ్వడం కుదరదని తెలిపారు. వనపర్తి జిల్లాలో 171 రైస్ మిల్లులు ఉండగా ఇప్పటి వరకు 47 మిల్లులు బ్యాంక్ గ్యారంటీ ఇచ్చారని, మిగిలిన మిల్లర్లు ఎవరైతే చిన్న చిన్న పెనాల్టీలు ఉన్నాయో వారు క్లియర్ చేసుకొని బ్యాంక్ గ్యారంటీ ఇస్తే వారికి సైతం ధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. జనవరి నుండి రాష్ట్రంలోని దాదాపు 2.8 కోట్ల పేద ప్రజలకు చౌక ధర ద్వారా సన్న రకం బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. అందువల్ల మిల్లర్లు తాము తీసుకున్న వరి కి బదులుగా ఎఫ్‌సిఐకి ధాన్యం అప్పగించాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేదన్నారు. మిల్లర్లు పద్ధతి మార్చుకోకుంటే ఇక్కడి వరిని ఇతర జిల్లాలకు అవసరమైతే కర్ణాటక మిల్లులకు పంపించడం జరుగుతుందన్నారు. ఎఫ్‌సిఐకి అప్పగించాల్సిన పెండింగ్ ధాన్యం సాధ్యమైనంత త్వరగా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

టైలర్ నానమోని మన్యాన్ని అభినందించిన ఎస్పీ



మన్యంను అభినందిస్తున్న ఎస్పీ గిరిధర్

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి పట్టణానికికి చెందిన టైలర్ నానమోని మన్యం తన సొంత ఖర్చులతో సమాజ సేవ చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఎస్పీ రావుల గిరిధర్ బుధవారం తన కార్యాలయానికి పిలిపించుకొని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ టైలర్ నానమోని మన్యం రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తనవంతుగా ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ఉచితంగా హెల్మెట్లను అందజేస్తూ చేస్తూ రోడ్డు ప్రమాదాలను నివారణకు కృషి చేయడం అభినందనీయన్నారు. అలాగే రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు, వాతావరణ కాలుష్య నివారణలో భాగంగా ప్లాస్టిక్ కవర్లను వాడకుండా కాటన్ సంచులను వాడాలని ఉచితంగా ప్రజలకు సంచులు పంచడం వంటి సమాజ సేవ కార్యక్రమాలు చేపడుతున్నాడన్నారు. తన సేవలను గుర్తించి ఎస్పీ అభినందించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని టైలర్ నానమోని మన్యం తెలిపారు.

వికలాంగుల కనీస పెన్షన్ రూ.10 వేలకు పెంచాలి

- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య

నవతెలంగాణ- వనపర్తి

కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ 10 వేలకు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6వేల పెన్షన్ పెంపు హామీ వెంటనే అమలు చేయాలని ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లా కమిటీల ఉమ్మడి సమావేశం రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.బాలేశ్వర్ అధ్యక్షతన వనపర్తి పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆసరా లబ్ధిదారులను మోసం చేస్తుందని విమర్శించారు. పెన్షన్ పెంపుతో పాటు ఇతర హామీల అమలు కోసం డిసెంబర్ నెలలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. వికలాంగులకు సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు విఫలం చెందుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, వాటిని భర్తీ చేయడానికి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు జాబ్ కార్డ్స్ ఇచ్చి,200రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా, శిశు సంక్షేమ శాఖ నుండి వేరు చేస్తూ గత ప్రభుత్వం జీవో ఇచ్చిందని దాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లల్లో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల నాయకులు కుర్మయ్య, ఏ.లక్ష్మి, సి. మంగమ్మ, పి.భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్



నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి జిల్లా గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20 వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు చైర్మన్ గోవర్ధన్ సాగర్ తెలిపారు. ఈ నెల 19న భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జన్మదిన పురస్కరించుకొని అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సామాన్య ప్రజలతో సైతం విద్యార్థులకు మేధావులకు గ్రంథాలయాల పట్ల అవగాహన కల్పించడమే కాక పుస్తక పఠనంపై అవగాహన కలిగించడం ఈ గ్రంథాలయాల వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. వారం రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లాలోని విద్యావంతులు మేధావులు పాఠశాల, కళాశాలల విద్యార్థులు గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఆల



నవతెలంగాణ-మదనపురం

దేవరకద్ర మండలం చిన్నరాజమూరు గ్రామంలో బుధవారం జరిగిన మదనపురం మండలానికి చెందిన శివ ప్రసాద్, శిరీష వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమా శ్రీకాంత్ యాదవ్, మండల అధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి, మార్కెట్ చైర్మన్ నరేందర్, చిన్నరాజమూరు బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్, శ్రీను, సుభాష్, నవీన్, నాగేష్, నవీన్ కుమార్, రాఘవలు, అనిల్, రాము, హన్మంతు, సాయిరాం, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎంఈఓకు సన్మానం

నవతెలంగాణ -మదనపురం



మదనాపురం మండల విద్యాధికారి షేక్ ఫారూఖ్ హుస్సేన్ ని శంకరమ్మపేట గ్రామ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో శంకరమ్మ పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణయ్య,శ్రావణ్ కుమార్, కురుమూర్తి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - పెబ్బేరు



హైదరాబాద్ కూకట్ పల్లిలో ఇటీవల జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో పెబ్బేరు మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థులు వివిధ విభాగాల్లో పాల్గొని ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం కరస్పాండెంట్ ఈర్లదిన్నె లావణ్య రంగారెడ్డి, సరోజినీ మల్టీ స్పె షాలిటీ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ భరత్ కుమార్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ దామోదర్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సర్వేకు వెళ్ళే ముందు ఇంటి యజమానులకు ముందస్తు సమాచారమివ్వాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సర్వేకు వెళ్ళే ముందు ఇంటి యజమానులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలియజేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఎన్యుమరేటర్లను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణ ప్రక్రియను బుధవారం కలెక్టర్ పరిశీలించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణం వార్డ్ నెంబర్ 19 లోని మరాఠీ కృష్ణయ్య ఇంటి దగ్గర జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణను, ఎన్యూమరేటర్లు నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి, ఇంటి యజమానులు సహకరిస్తున్నారా అని ఎన్యూమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేకు వెళ్ళే ముందు ఇంటి యజమానులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇప్పటివరకు ఎన్ని ఇళ్లలో సర్వే పూర్తయ్యింది, కుటుంబ వివరాల సేకరణలో ఏవైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? కొత్తగా గమనించిన అంశాలు ఏమైనా ఉన్నాయా? అని ఆరా తీశారు. సర్వేను జాగ్రత్తగా ఎలాంటి లోపాలు జరుగకుండా నిర్వహించాలన్నారు. వివరాలను సేకరించేటప్పుడు కుటుంబయజమానులు వారి వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను చూసి నివేదికలను నింపాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. ప్రతి కుటుంబంలోని ఒక్కో వ్యక్తి వారీగా పూర్తి సమాచారాన్ని సేకరించాలన్నారు. ఏ చిన్న తప్పిదానికి సైతం తావు లేకుండా నిర్ణీత కోడ్‌లను పొందుపరుస్తూ స్పష్టమైన సమాచారంతో దరఖాస్తు ఫారాలను పూరించాలన్నారు. ప్రతీ ఎన్యూమరేటర్ ఇళ్లను సందర్శిస్తూ సర్వే ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలన్నారు. సర్వే ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ చేయాలని సూపర్వైజర్లను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ బన్సీలాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ విష్ణువర్ధన్ రావు తదితరులున్నారు.

విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఫీజు చెల్లించాలి

- **ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి జి.వెంకటరమణ**

నవతెలంగాణ-కందనూలు

ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం, ఫెయిలైన అన్ని గ్రూపుల సాధారణ విద్యార్థులు, వృత్తి విద్యా కోర్సులలో ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులు మార్చి-2025లో జరిగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఈ నెల 26 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు సంబంధిత జూనియర్ కళాశాలలో విద్యార్థులు చెల్లించలని ఇంటర్మీడియట్ విద్యాధికారి జి.వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.100 అపరాధ రుసుముతో డిసెంబర్ 4 వరకు, రూ.500 ఫైన్‌తో డిసెంబర్ 11 వరకు, వెయ్యి రూపాయల ఫైన్‌తో డిసెంబర్ 18 వరకు, రూ.2వేలు ఫైన్‌తో డిసెంబర్ 27 వరకు విద్యార్థులు ఫీజు చెల్లించగలరని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి ఫీజుతోపాటు కావాల్సిన ధృవపత్రాలు అందజేయాలని సూచించారు.

ఈదమ్మ విగ్రహ పునఃప్రతిష్ట ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ ప్రజల ఇలవేల్పు ఈదమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట ఏర్పాట్లను మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఈదమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1939 లో వెలసిన శ్రీశ్రీ ఈదమ్మ తల్లి భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతుందన్నారు. నూతన దేవాలయాన్ని విశాలమైన రాతి గర్భాలయం, మహా మండపాలను సుందరంగా తీర్చిదిద్ది, 'ఆగమశాస్త్ర' పండితుల ప్రావీణ్యం గల 'స్థపతి' పర్యవేక్షణలో నూతన గుడి నిర్మాణం పూర్తిచేశామన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే..

మండల పరిధిలోని సోమశిల గ్రామానికి చెందిన రామకృష్ణ, వెంకటమ్మల ఆహ్వానం మేరకు వారి కుమారుడు శివప్రసాద్, దీపికల వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ముల్గర పోచమ్మ(70) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో మంగి కృపయ్య, మంగి మురళి, గుంపల రాములు, ముల్గర పరశురాములు, సాకలి సాయి, ఎండీ.రిజ్వాన్, జగన్, సాయి, శివ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు తనిఖీ



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో బుధవారం డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలను సంరక్షించాలని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ దళిత నాయకుడు యాప చెట్టు లాలు తండ్రి బురాను గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి వారి కుటుంబానికి వచ్చి పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, రామకృష్ణ, యూత్ అధ్యక్షుడు మిద్దె రాజు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

భూసేకరణ సర్వేను వేగవంతం చేయాలి

- **అదనపు కలెక్టర్ కే.సీతారామారావు**



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, మార్కండేయ, అచ్చంపేట ఎత్తిపోతల పథకం సాగునీటి ప్రాజెక్టులకు కావాల్సిన భూసేకరణలను వేగవంతంగా పూర్తి చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే.సీతారామారావు రెవిన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో నీటిపారుదల రెవెన్యూ అధికారులతో జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా కల్వకుర్తి, వెల్దండ, వంగూర్, చారగొండ, తాడూరు, తెల్కపల్లి మండలాల్లో కొనసాగుతున్న ప్యాకేజీలు 27, 28, 29, 30వలో గల 143 ఎకరాల భూసేకరణ సర్వే పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు కావాల్సిన భూసేకరణను రెవెన్యూ అధికారులు, సాగునీటి ప్రాజెక్టుల అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో భూములు కోల్పోతున్న రైతులకు అందాల్సిన నష్టపరిహారాన్ని వెంటనే అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, ఎస్‌సీ సత్యనారాయణ రెడ్డి, ఈఈలు, డీఈలు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, కేఎల్ఐ డీటీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-పెంట్లవెల్లి

కొండూరు గ్రామంలో ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సాంస్కృతిక, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ధాన్యం కొనుగోలు చేసిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బును ప్రభుత్వం జమ చేస్తుందని ఏ-గ్రేడ్ రకానికి క్వింటాలకు రూ.2,320, సాధారణ రకానికి రూ.2,300 అందిస్తున్నామని రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మంత్రి గ్రామస్తులతో కలిసి చెక్ డ్యాంను పరిశీలించారు. కొండూరు నుంచి సింగవరం, సంపత్రావ్‌పల్లి రహదారిపై పక్కల నిర్మించాల్సిన చెక్ డ్యాంను రహదారిపై నిర్మించడం వల్ల ఇరు గ్రామాల మధ్య రవాణా తీవ్ర ఇబ్బందిగా మారిందని దాదాపు 500 ఎకరాలు కొండూరు గ్రామ రైతులు సాగు భూమి చేసుకోవడానికి ఈ చెక్ డ్యాం వలన ఇబ్బంది కలిగి తమ రవాణాను జటప్రోలు, గోప్లాపూర్ మీదుగా సింగవరాన్ని కలుపుతూ తమ పంట పొలాలకు చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య ను మంత్రి పరిష్కరించాలని విన్నవించారు. కార్యక్రమంలో కొండూరు గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్, రత్నగిరి ఫౌండే షన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, ఏపీఎం గొస్దిన్ ఉన్నారు.

బిజినేపల్లి : మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులు, అధికారులతో కలసి ఎమ్మెల్సీ కూచుకూళ్ల దామోదర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నీతి రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకట్ స్వామి, మాజీ సర్పంచ్ అమృత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చంద్ర గౌడ్,





రామచందర్, డిప్యూటీ సర్పంచ్ మాన్య నాయక్, ఎస్టీ సెల్ నాయకులు కేతావత్ రాజు, సుధాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రియాజ్, ఐకేపీ సిబ్బంది, సీసీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : నాగర్‌కర్నూల్ మండలం గగ్గలపల్లి గ్రామంలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు సెంటర్‌ను ప్రారంభించిన ఐకేపీ అధికారులు, గ్రామ మహిళా సంఘం అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు రైతులు నాయకులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు గీత కాంగ్రెస్ నాయకులు కొండ నాగేష్ మండల కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ జబ్బర్ ఐకెపి ఏపిఎం శ్రీనివాసులు సీసీ రాములు వివో ఏ రామస్వామి పంచాయతీ సెక్రటరీ శశికళ మరియు కొండ గణేష్ చిన్న రాయుడు వేముల నాగరాజు చిక్కొండ రాములు బీరయ్య రాములు రమేష్ నలవిందర్ బాల పేరు సలాం ఉషమ్మ శాంతమ్మ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు సంపూర్ణ టీకాకరణ లక్ష్యం

- **జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్య లక్ష్మి**

నవతెలంగాణ-కందనూలు

చిన్నారులకు సంపూర్ణ టీకాకరణ మన లక్ష్యమని, చిన్నారుల్లో 12 ప్రాణాంతక వ్యాధులను నివారించడమే టీకాకరణ ప్రధాన లక్ష్యమని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వి. స్వరాజ్యలక్ష్మి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా జిల్లాలోని వైద్యాధికారులకు, పర్య వేక్షణ సిబ్బందికి ఒకరోజు టీకాకరణపై వర్క్ షాప్ జిల్లా కలెక్టర్ భవన సమావేశ హాల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య సిబ్బంది గర్భిణీలను నమోదు చేసుకున్న వెంటనే ధనుర్వాత టీకాను, పుట్టిన చిన్నారి నుంచి 16ఏళ్ల వరకు 12 ప్రాణాంతక వ్యాధులు రాకుండా 100శాతం టీకాకరుణ లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ టీకాలను ప్రతి తండా, గ్రామంలో, పట్టణంలోని వార్డులలో ముందస్తు ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది టీకాకరణ కార్యక్రమం నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా టీకా కరణ అధికారి డాక్టర్ కె.రవికుమార్ నాయక్ మాట్లాడుతూ వ్యాక్సిన్‌లను భద్రపరచడం, కోల్డ్ చైన్ మెయింటైన్ చేయడం, జాతీయ ఇమ్యునైజేషన్ షెడ్యూల్, టీకాకరుణ వల్ల కలిగే దుష్పరిమానాలను ఏ విధంగా నివారించాలి, ఏ విధంగా అరికట్టాలో దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ అజహర్ మాట్లాడుతూ సమాజంలో ఏమైనా అనుమానిత పోలియో, తట్టు, రూబెల్లా, కోరింత దగ్గు, కంఠసర్పి, ధనుర్వాతం తదితర వ్యాధులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, 15ఏళ్ల చిన్నారుల్లో ఏమైనా అనుమానిత లక్షణాలు కనిపించిన వెంటనే జిల్లా టీకాకరణ అధికారికి వెంటనే తెలియజేయాలని సూచించారు. ఈనెల 12 నుంచి 28 ఫిబ్రవరి 2025 సాన్స్ క్యాంపెయిన్ నిర్వహించాలని, దీన్ని ప్రధాన ఉద్దేశం చిన్నారులలో న్యూమోనియా నివారించడానికి, ప్రజలకు న్యూమోనియా లక్షణాలు, చికిత్స, నివారణ మార్గాలు తదితర విషయాలపై అవగాహన కలిగించి సమాజంలో న్యూమోనియా లేకుండా, ఎవరు కూడా న్యూ మోనియాతో ఎవరు బాధపడకుండా ఉండాలని ప్రధాన ఉద్దేశమన్నారు. మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల లోపు పిల్లలందరినీ పరీక్షించి అవసరమైతే చికిత్స నిమిత్తం దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి పంపించి చికిత్స చేయించాలన్నారు. అందుకే న్యూమోనియా నివారణకు ముందస్తుగా పిల్లలందరికీ పీసీవీ టీకా మూడు మోతాదులు ఇప్పించాలన్నారు. జన్మించిన చిన్నారులకు 6 వారాలకు, 14 వారాలకు, 9 నెలలు నిండిన తర్వాత 3 మోతాదులు ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకట దాస్, డాక్టర్ తారా సింగ్, డాక్టర్ కృష్ణమోహన్, జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్యాధికారులు పర్యవేక్షక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వెల్దండ బీసీ బాలుర హాస్టల్ అభివృద్ధికి కలెక్టర్ ప్రత్యేక నిధులు

- **రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

నవతెలంగాణ-వెల్దండ



కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలోనీ బీసీ బాలుర వసతి గృహంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధులతో సమస్యలు పరిష్కరించేందుకు ఆదేశాలు ఇచ్చారని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ బృందం విస్తృత పర్యటన సందర్భంగా కలెక్టర్‌కు చేసిన సిఫారుసు మేరకు వెల్దండ బీసీ బాలుర హాస్టల్లో డ్రైనేజీ పై స్లాబ్, మరుగు దొడ్ల నిర్మాణం, భవనం మరమత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అందుకు సంబంధించి కలెక్టర్ ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ పెంచనున్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆహార భద్రత చట్టం సమర్థవంతంగా అమలు చేయాలన్నదే కమిషన్ లక్ష్యమన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని రాఘయిపల్లి గ్రామానికి చెందిన సెవ్వ అంజయ్య కు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.48వేల చెక్కును బుధవారం సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్ అందజేశారు. అంజయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని ప్రయివేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నాడు. చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుకోగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం ద్వారా సేమ్ సహాయం ముందస్తు మంజూరు పత్రం మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండల్ యాదవ్, ఈదమయ్య, రామచేంద్రి ఉన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్, రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- **ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్.మూర్తి**

నవతెలంగాణ-కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్. మూర్తి డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని చాలామంది విద్యార్థులు స్కాలర్షిప్ రియంబర్స్‌మెంట్ మీద ఆధారపడి చదువుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్ల నుంచి రూ. 8,600 కోట్లు స్కాలర్షిప్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఉపకార వేతనాల బకాయిలు చెల్లించకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద వర్గాల విద్యార్థులు కళాశాల చదువులకు దూరమవుతున్నారన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలు రూ.8,600 కోట్లు వెంటనే విడుదల చేయాలని పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు ఫీజు రియంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలపైన ఆధారపడుతున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లుగా బకాయిలు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం



విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. సర్టిఫికెట్ విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వటం లేదన్నారు. ఇటీవల రూ.1560 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం చెప్పిన ఇంత వరకు పైసా ఇవ్వలేదన్నారు. తక్షణమే స్కాలర్షిప్, రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్య మాలకు పిలిపిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేద విద్యార్థుల పైన ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్కాలర్షిప్ ఫీజు నెంబర్ చేయాలని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. కొత్త ప్రభుత్వం వచ్చి పది నెలలు అవుతున్న ఉన్న నేటి కూడా విద్యాశాఖ మంత్రిని కేటగించక పోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్, జిల్లా నాయకులు జమా లుద్దీన్, సాయిచరణ్, రెహమాన్, అఫ్రాజ్, చరణ్, భాను పాల్గొన్నారు.

సీసీ టీవీ ఏర్పాటుతో నేరాలు అదుపు : ఎస్ఐ



నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రంలో నేరాలు అదుపు చేసేందుకు సత్వర సమాచార సేకరణకు సీసీటీవీ కెమెరాలు ఉపయోగపడతాయని స్థానిక ఎస్సై బి.నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు విషయంపై స్థానిక రక్షకబట నిలయం ప్రాంగణంలో గ్రామ పెద్దలకు, ప్రజలకు, వ్యాపారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించి నేరాలు నిరోధించడంలో పోలీసు శాఖ వారికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు వ్యాపారులు ప్రజలు పాల్గొన్నారు.

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో ఐదు వేల కోట్లకు పైగా అవినీతి

- **మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి**

నవతెలంగాణ-కందనూలు

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో ఐదు వేల కోట్లకు పైగా అవినీతి జరిగిందని, అవినీతికి పాల్పడిన మెగా కృష్ణారెడ్డి సంస్థను సీజ్ చేయాల్సిన ప్రభుత్వం నారాయణపేట, మక్తల్ ప్రాజెక్టును కట్టబెట్టడం దారుణమని, కాగ్ నివేదికపై గత నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, స్పీకర్‌కు ఫిర్యాదు చేశామని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి ప్రజల సొమ్మును కాపాడేందుకు పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కక్ష సాధింపు చర్యలు పెరిగిపోయాయని ఆరోపించారు. ప్రజల సమస్యలను గుర్తించడంలో వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. డిసెంబర్ 7న ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలపై, నిధుల ఖర్చుపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అవినీతిని అరికడితే అమెరికా కన్నా అభివృద్ధిలో ముందు ఉంటామని అభిప్రాయం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు అర్థం రవి, బాలా గౌడ్, లక్ష్మయ్య, అర్జునయ్య, సత్యం, అహ్మద్, వెంకటస్వామి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

- **బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ**

తెలకపల్లి : ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతులను, నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ అన్నారు. బుధవారం బహుజన విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని కార్వంగ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల పైన చిన్న చూపు చూపిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదిలో పై కప్పు పెచ్చులు ఊడి కిందపడుతున్న ఇప్పటికీ జిల్లా విద్యాధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులంతా పేద, మధ్య తరగతి, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులే వీరు రైతుల పిల్లలు, కూలీల పిల్లలు, రెక్కాడితే కానీ డొక్కాడని పేద విద్యార్థులకు వసతులు కరువయ్యాని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో చేతులు దులిపేసుకుందన్నారు. కాబట్టి నూతనంగా ఏర్పడిన ఈ ప్రభుత్వం అయిన పేద, మధ్యతరగతి విద్యార్థుల పట్ల



ఆలోచించి ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కనీసం మైనర్ రిపేర్లు అయినా చేయించి విద్యార్థులకు రక్షణ కల్పించాలన్నారు. లేనియెడల అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు కలుపుకొని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయిబాబు, నాగరాజు, బాలరాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
గద్వాల - నారాయణపేట
గురువారం | నవంబర్ 14, 2024 | www.navatelangana.com

కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవ తెలంగాణ - నారాయణపేట

వరి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు, గోదాములకు తరలించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలోని మద్దూర్ మండలం పల్లెగడ్డ తండా, దోరేపల్లి తండా లలో బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో గ్రామైక్య సహకార సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. రోజుకు ఎన్ని క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని కలెక్టర్ మహిళా సంఘం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చిన రైతులతో కలెక్టర్ కాసేపు పంట దిగుబడి గురించి మాట్లాడారు. కేంద్రాల ఆవరణలో ఆరబెట్టిన రైతుల ధాన్యం కుప్పల వద్దకు వెళ్లి తేమ శాతాన్ని చూశారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వీలైనంత తొందరగా కేటాయించిన రైస్ మిల్లులు, గోదాంలకు తరలించాలన్నారు. కేంద్రాలలో అవసరమైన కాంటాలు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పల్లెగడ్డ తండా కేంద్రానికి అవసరమైన యంత్రాలను ఎందుకు సమకూర్చలేదని జిల్లా మార్కెటింగ్ అధికారిని బాలమణితో కలెక్టర్ ఫోన్లో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైనవన్నీ వెంటనే పంపిం చాలని ఆదేశించారు. మద్దూరు మండలంలో మొత్తం ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, ప్రస్తుతం ఎన్ని ప్రారంభించారని కలెక్టర్ విచారించగా మండలం మొత్తానికి 18 కొనుగోలు కేంద్రాలు మంజూరయ్యాయని, ప్రస్తుతానికి 15 కేంద్రాలను ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. మిగతా మూడు కేంద్రాలను కూడా వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఐకేపీ, మార్కెటింగ్, సివిల్ సప్లై అధికారులు సమన్వయం చేసుకుని కొనుగోలు కేంద్రాల నిర్వహణను పర్యవేక్షించాలన్నారు. అనంతరం మద్దూరు మండల కేంద్రంలోని ఓ ఇంటి వద్ద ఎన్యుమరేటర్స్ చేస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి సర్వేలో ఏమైనా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఒక ఇంటి సర్వే పూర్తి చేయడానికి ఎంత సమయం పడుతుందని అడిగారు.. చిన్న కుటుంబాలకు 10 నిముషాలు, పెద్ద కుటుంబాలకు 20 నిమిషాల సమయం పడుతుందని అక్కడి ఎన్యుమరేటర్ కలెక్టర్‌కు తెలిపారు. మద్దూరు మండలంలో ఎన్ని ఈ బీలు ఉన్నా యని కలెక్టర్ ప్రశ్నించగా మండల కేంద్రంలో 18, మండలం మొత్తానికి 138 ఈ బీలు ఉన్నాయని ఎంపీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీఎం దేవరాజ్, మద్దూరు ఎంపీడీవో నరసింహారెడ్డి ఐకేపీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే, రైతుల అరెస్ట్‌కు ఖండన

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామంలో అక్రమంగా అరెస్టు చేసిన ఫార్మాసిటీ రైతులను, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టును బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య తీవ్రంగా ఖండించారు. అయిజ మున్సిపాలిటీ లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక మాజీ ఎమ్మెల్యేను లాక్కొని తీసుకువెళ్లడం దుర్మార్గం అన్నారు. అయ్యా రేవంత్ రెడ్డి నీకు చేతనైతే రైతుల అభివృద్ధికి కృషి చేయండి.. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.ఇవాళ నీ బంధువులకు కట్టబెట్టడం కోసం మా గిరిజన దళిత భూములను లాక్కొని ఫార్మసిటీ పేరుతో కోట్ల రూపాయలు దండుకోవాలని కుట్రలు పన్నితే కొడంగల్ రైతులు చైతన్య వంతులు నిన్ను వదిలిపెట్టరని అన్నారు. ఇవాళ మీరు సమయానికి రైతు భరోసా ఇచ్చి ఉంటే , సంపూర్ణంగా రూ.2 లక్షల రుణమాఫీ చేసి ఉంటే ఇవాళ రైతులు కలెక్టరేట్ల చుట్టూ ఎందుకు తిరిగేవారని ప్రశ్నించారు. రైతులను ఘోరంగా ఇవాళ రాత్రికి రాత్రే ఊర్లలో నిర్బంధం విధించి గొడ్లను బాదినట్టు బదుతూ ఉగ్రవాదుల్లాగా టెర్రరిస్టులాగా పోలీస్ స్టేషన్ లలోకి ఈడ్చుక వెళ్లడం దారణం అని అన్నారు. పోలీసుల నిర్బంధాలతో ప్రజాపాలన చేయలేరన్నారు. పచ్చని పొలాల్లో ఫార్మాసిటీ పేరుతో చిచ్చుపెట్టడమేనా మీ ప్రజాపాలనా అని ప్రశ్నించారు.ఇందిరమ్మ రాజ్యం అంటే రైతులను అరెస్ట్ చేయడమేనా.. ప్రశ్నించే గొంతులను అరెస్టులతో అణిచివేయలేరని హెచ్చరించారు. సమావేశంలో మాజీ సర్పంచ్ శివ కుమార్ ,బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి, టౌన్ అధ్యక్షుడు మాల వీరేష్, మాజీఅధ్యక్షుడువీరేష్, ఉపాధ్యక్షుడు మైబు, సుభాన్ పాల్గొన్నారు.

గీతా కార్మికుడికి ఆర్థికసాయం



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట గీతా కార్మికుడు నారాయణగౌడ్ ఆకస్మిక మరణ విషయం కానా సంస్థకు సకిరోళ్ల శ్రీనివాస్ గౌడ్ కానా సంస్థ సభ్యులకు తెలు పగా మధుబాబు గౌడ్, గణేష్, రా ము వెంటనే స్పందించి రూ.20 వేల ఆర్థిక సహాయం కుమార్తె స్వాతికి అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఇప్పటికే కానా సంస్థ విద్యార్థులకు , బీద కుటుంబాలకు కరోనా సమయంలో చాలా రకాలుగా ఆర్థిక, వసతిసహాయం అందిస్తున్నారని, చనిపోయిన గీతా కార్మికుల కుటుం బాలకు ఆర్థిక సహాయం అందించారని సకిరోల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. వెంటనే స్పందించి ఆర్థిక సాయం చేయడం పట్ల నారాయణపేట గీత కార్మికులు కానా సంస్థ సభ్యులు మధుబాబు గణేష్ ,రాముకు ధన్యవా దాలు తెలిపారు.కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్, రాజేశ్వర్‌గౌడ్, నర్సిములుగౌడ్, సకిరుల సత్యనా రాయణ గౌడ్, వెంకట్రా ములు గౌడ్, భరత్ గౌడ్, అల్వూర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ - ధరూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే పారదర్శకంగా చేపట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు ధరూర్ మండల కేంద్రంలో బుధ వారం తహసీల్దార్ కార్యాల యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చిన్నపాడు ఆంజనే యులు మాట్లాడుతూ బీసీ, బీ, గ్రూపులోని కురుబ కులానికి చెందిన వారు ఎస్సీలమని మాదాసి కురువ, మాదారి కురువలమని తప్పుడు సమాచారం ఇచ్చే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అప్పటి కలెక్టర్ టీ కె. శ్రీదేవి ఈ ప్రాంతంలో మదాసి కురువ, మదారి కురువలు లేరని ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగిందని అన్నారు. అప్పటి కలెక్టర్ టీ.కె. శ్రీదేవి స్వయంగా ఈ ప్రాంతంలో పర్యటించి మాదాసి కురువ, మాదారి కురువలు లేరనిఅట్టి సర్టిఫికెట్స్ తీసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని అట్టి సర్టిఫికెట్స్ ను రద్దు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశా రని పేర్కొన్నారు. అక్రమంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 19 ను రద్దు చేయా లని, కోర్టులో ఎమ్మార్పీఎస నాయకులు కేసు వేయడం జరిగిందని, అట్టి కేసు విచారణలో ఉందన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కొన్ని ప్రాం తాలలో మాత్రమే మాదాసి, మాదారి కురువలు ఉన్నారని, వారిజీవన స్థితి గతులు వేరు.వీరు నివాసం కొండ గుహల్లో నివసిస్తూ సంచార జాతులుగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి కులగణన సర్వే అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి కులగణన సర్వే పారదర్శకంగా చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమములో తాసిల్దార్ మంగమ్మ సీనియర్ అసిస్టెంట్ నగేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా నాయకులు చిన్నపాడు ఆంజనేయులు చింతరేవుల ఆంజనేయులు నర్సింలు డ్యామ్ అంజి తిమ్మప్పలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - అలంపూర్

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే విజయుడు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెక్కుల పంపిణీలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని అలంపూర్, వడ్డేపల్లి, ఉండవెల్లి, రాజోలి మండ లాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ పథకాల ద్వారా రూ. 98 లక్షల11 వేల 368ల చెక్కులను అందచేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అంది స్తున్న పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మంజుల, లబ్ధిదా రులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

- తెలంగాణ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్‌రెడ్డి

నవ తెలంగాణ - నారాయణపేట / జోగులాంబ గద్వాల

నవంబర్ 17, 18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. తాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు.చీఫ్ సూపరింటెండెంట్‌కు తప్పా మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. స్క్రైబ్‌ల జాబితా పంపించినట్లు, వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, చిన్న అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ సూచించారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లా డుతూ నారాయణపేట జిల్లాలో 4,200 మంది గ్రూప్-3 పరీక్షలు వ్రాయనున్నారని,13 పరీక్ష కేంద్రాలు,13 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 4 గురు రూట్ ఆఫీసర్లు, 13 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 45 మంది ఐడెంటిఫికేషన్‌ఆఫీసర్లను నియమించి అన్ని ఏర్పాటు చేసినట్లు పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో రామ చందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





గ్రూప్-3 పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బీ. ఎం. సంతోష్ అన్నారు. బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి పబ్లిక్ సర్వీస కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీ క్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటు పాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్‌తో సమన్వ యం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయా లన్నారు. తాగునీటి వసతి, పారిశుధ్య పనులు చేయా లన్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌కు తప్పా మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికా రులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 8570 మంది అభ్యర్థులు గ్రూప్-3 పరీక్షలు రాయనున్నారని, 25 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు, పరీక్షా కేంద్రా ల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టి నట్లు తెలి పారు. పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదే శాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టనునట్లు పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గంట ముందు హాజరుకావాలని , ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రాలలోకి అనుమతించకూడదని అన్నారు. హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఒక గుర్తింపు కార్డు ఖచ్చితంగా తీసుకొని రావాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, రీజినల్ కో - ఆర్డినేటర్ రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెలపై విషంచిమ్ముతున్న కంపెనీ

- శ్వాసకోశ వ్యాధుల బారిన పడే అవకాశాలు..
- మృత్యువాత పడుతున్న మూగజీవాలు
- ఆందోళనలో ప్రజలు
- పట్టించుకోనిఅధికారులు, యాజమాన్యం
- ఉన్నతాధికారులు స్పందించాలి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎర్రవల్లి మండలం జింకలపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్ఎన్ఎస్ కంపెనీ నాలుగైదు గ్రామాల ప్రజలకు, మూగజీవాలకు ప్రాణాంతకంగా మారింది. కంపెనీ నుంచి వెలువడే విష రసాయనాలను ధ్వంసం చేయకుండా పంటపొలాలపై, పంటపొలాల నుంచి షేక్ పల్లి వాగులోకి ఆపై కృష్ణా నదిలోకి విషరసాయనాలను వదులుతున్నారు. కంపెనీ నుంచి వెలువడే విషర సాయనాలు భూమిలోకి చొచ్చుకెళ్లి భూగర్భజలాలను విషపూరితం చేస్తున్నాయి. షేక్ పల్లి వాగు పూర్తిగా విషమయమైంది. నీటిని తాగిన మూగజీవాలు మృత్యువా తపడుతున్నాయి. కంపెనీ రసాయనాలవల్ల వాతావరణ కాలుష్యం తీవ్రంగా ఉంది. తలుపులు మూసుకున్నా భరించరాని దుర్గంధం వెలువడుతోంది. దీంతో ప్రజలు శ్వాసకోశ వ్యాదులకు గురయ్యే పరిస్థితి. ఎన్నో ఏళ్లుగా ప్రజలు మొత్తుకుంటున్నా యా జమాన్యం పట్టించుకోవడంలేదనే ఆరోపణలు లేక పోలేదు. ప్రజల రోదన అరణ్యరోదనగా మారింది. చాలాసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా తాత్కాలిక ఉపశమనం లభించిందిగానీ, శాశ్వత పరిష్కారం లభించలేదు. సొమ్ము చేసుకోవడానికి కంపెనీ యాజమాన్యం ప్రజల ప్రాణా లతో చెల గాటమాడుతోందని పలువురు విమర్శిస్తున్నారు. అడ గడానికి వెళ్లిన వారిని లోపలికి అనుమ తించడంలేదు. పటిష్ట మైన బందోబస్తు ఏర్పాటు చేసుకు న్నారు. సరైన అనుమతులు లేకుండా కంపె నీని నడుపుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఉన్నతా ధికారులను ప్రజలు కోరు తున్నారు. పల్లెలపై విషపు పంజా విసురుతున్న ఎస్ఎన్ఎస్ కంపెనీని మూసివేయాలి. శాశ్వత నష్ట నివారణ చర్యలు చేపట్టాలి. సమస్యను పరిష్కరించకపోతే కంపెనీని మూసేవరకు ఆంధోళన చెపడుతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.



ముమ్మరంగా సభ్యత్వ నమోదు

- టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రవి



నవతెలంగాణ - ధరూర్

అఖిలభారత మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్ర మంలో భాగంగా గద్వాల నియో జకవర్గం ధరూర్ మండలంలోని జాంపల్లి గ్రామంలో మొబైల్ యాప్ ద్వారా మహిళలు సభ్యత్వం నమోదు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపు మేరకు.. జెడ్పీ మాజీ చైర్ప ర్సన్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య, గద్వాల నియోజక సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి మాట్లాడుతూ మహిళలు విద్య , ఆర్థిక , రాజకీయ లక్ష్యంగా జాతీయ కాంగ్రెస్ సభ్యత్వనమోదు కార్యక్రమంతో మహిళలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తూ.. ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహి ళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలు అమలు చే స్తూ మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుర్వ శ్రీనివాసులు, కపట్రాల వెంకట్రాములు, జగదీష్, నాగమ్మ, పద్మమ్మ మంజుల, సుజాత, తిప్పమ్మ, కుర్మన్న, గోపాల్ పాల్గొన్నారు.

ఉపన్యాస పోటీలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి

- నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ప్రెసిడెంట్ పాల్వాయి లక్ష్మీనారాయణ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉపన్యాస పోటీలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ప్రెసిడెంట్ పాల్వాయి లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం జోగుళాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోనీ బాలుర ఉన్నత పాఠశాలలో నడిగడ్డ తెలం గాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించారు. జిల్లాలోని మొత్తం 13 మండలాల నుంచి 26 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపన్యాస పోటీల వల్ల విద్యార్థులలో పోటీ తత్వం, నాయకత్వ లక్షణాలు, పోటీ పరీక్షలు ఎదుర్కొనే ధైర్యం, పోటీ వాతావరణం మొదలైనవి విద్యార్థు లకు తెలుస్తాయని, ముఖ్యంగా నలుగురిలో మాట్లా డాలంటే భయం పోతుందని, ఉపన్యాస పోటీ లలో పాల్గొనడం వల్ల విద్యార్థులు భవిష్యత్‌లో మంచి నైతిక విలువలు గల పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ప్రభుత్వాలు ఓట్ల కోసం ఉచిత పథకాలు ప్రకటించి అధికారంలోకి వస్తున్నారని, దానిద్వారా ఆర్థిక అసమతుల్యత ఏర్పడి రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూర్కుపోతున్నాయన్నారు. నేటి విద్యార్థులే రేపు కాబోయే ఓటర్లు అని, ఇప్పటి నుంచి విద్యార్థులకు ఓట్లు, ఉచితలపై సరైన అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఉపన్యాస పోటీలు నిర్వహి ంచామన్నారు. ఉపన్యాస పోటీల ద్వారా తరగతి నాలుగు గోడల మధ్య మాట్లాడే స్థాయి నుంచి బహిరంగ ఉపన్యాసాలు ఇచ్చే స్థాయికి విద్యార్థులు ఎదుగుతారని అన్నారు.అనంతరం ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం ఇమ్మానుయేల్, నడి గడ్డ తెలం గాణ సోషల్ ఫోరం ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్,అమరేందర్‌రెడ్డి, బుచ్చన్న, జిల్లా సోషల్ ఉపా ధ్యాయులు రాజు, రామచంద్రుడు, ఈదన్న ,నాగ రాజు, శ్రీహరి, రాజు సాగర్, జనార్ధన్, పర శు రాం,లింగారెడ్డి, మద్దిలేటి కృష్ణకుమారి, దాతలు అవ నిశ్రీ ,వీరేష్, ప్రతాప్, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

వివాహ, గృహప్రవేశ వేడుకల్లో నాయకులు



నవతెలంగాణ - ధరూర్

కేటీదొడ్డి మండలంలోని నందిన్నె గ్రామానికి చెందిన పెద్దహనుమంతు కుమార్తె వివాహ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు బోరు బండి మహదేవప్ప, నందిన్నె మహదేవ్, బోరుబండి శంకరప్ప, దేవదాస్, రోల్లి నర్సింహులు, తదితరులు హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జోగులాంబ గద్వాల నియోజకవర్గం కే.టీ.దొడ్డి మండల వెంకటాపురంలో నూతన గృహప్రవేశంలో బీఆర్ఎస్ నాయకులు హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు బాసు హనుమంతు నాయుడును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాము, రాజు నాయుడు, సామేలు, అంజి తదితరులు పాల్గొన్నారు.

పట్నం నరేందర్‌రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం

- మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ - మక్తల్

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం, అనైతికమని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఖండించారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వడానికి ముందు నుంచి కూడా లగచర్ల, రోటిబండ తండా, పులిచర్ల తండా, దుద్యాల, పోలేపల్లి, హకీమ్ పేట గ్రామస్తులు వ్యతిరేకం వ్యక్తం చేస్తూ వస్తున్నారని అన్నారు. అందులో భాగంగా ఆయా గ్రామాల రైతులు నాలుగు నెలలుగా నిద్రహారాలు మాని స్వచ్ఛందంగా ధర్నాలు, ఆందోళనలు వంటి నిరసన కార్యక్రమాలు చేపట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. ఆయా సందర్భాల్లో ఒక ప్రజాప్రతినిధిగా, ఆ ప్రాంత మాజీ ఎమ్మెల్యేగా పట్నం నరేందర్ రెడ్డి రైతులకు మద్దతు తెలిపి సంఘీభావం తెలిపారని పేర్కొన్నారు. బాధితుల తరఫున పాదయాత్ర కూడా చెప్పట్టేందుకు శ్రీకారం చూడితే కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడీతో బలవంతంగా పోలీసులు అడ్డుకోని పోలీసు స్టేషన్‌కు తరలించి పాదయాత్రను భగ్నం చేశారని అన్నారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుతో భూములు కోల్పోయే వారి తరఫున పోరాట సమితి నాయకుడి కాల్ లిస్టులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి 42 సార్లు మాట్లాడినట్లుగా కాంగ్రెస్ నాయకులు - పోలీసు అధికారులు చెబుతూ అధికారులపై దాడి కేసులో పట్నం నరేందర్ రెడ్డిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అం దులో భాగంగానే బుధవారం అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. పోలీసులు వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్లో పని చేస్తున్నారని, అందుకు నిదర్శనమే అధికారులపై దాడీ ఘటనలో ఎంతటి పెద్దవారు ఉన్నా వదిలిపెట్టేది లేదని నిన్నరాత్రి ఢిల్లీలో ముఖ్యమంత్రి చెప్పడం ఈ రోజు ఉదయమే 'జీ హుజూర్' అంటూ పోలీసులు ఆచరణలో పెట్టడం వెంటవెంటనే జరిగిపోయాయని ఆరోపించారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడు, ఆ ప్రాంత మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి ఆ ప్రాంత వాసులు తమ సమస్యలను ఫోన్లో తెలియ చేస్తుంటారని అందులో భాగంగానే ఫార్మా బాధితులు గత నాలుగు నెలలుగా ఫోన్లో తమ సమస్యలు చెబుతుండవచ్చునని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చేస్తున్న తమఆందోళనకు మద్దతు తెలియ జేయాలని కోరి ఉండవచ్చని, అంతమాత్రానా అధికారుల దాడీ వెనుకల పట్నం నరేందర్ రెడ్డి ప్రోత్సలం ఉందని చెబుతూ అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కొడంగల్ నియోజకవర్గ సమస్యలపై, ఫార్మా బాధితుల తరఫున ఎప్పటికప్పుడు ప్రజల తరఫున గళం ఎత్తుతున్న పట్నం నరేందర్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేని ఫోర్ బ్రదర్స్ నయనా, భయనా బెదిరించి వచ్చే ఎన్నికల్లో తమకు ప్రధాన ప్రత్యర్థిగా నరేందర్‌రెడ్డి పోటీలో ఉండకూడదనే ఉద్దేశంతోనే పోలీసులతో తప్పుడు కేసులు పెట్టించి ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఉందని ఆరోపించారు. ఎక్కడైనా గాని ఏవైనా కంపెనీలు ఏర్పాటు చేయాదలిస్తే ఆయా కంపెనీల యజమానులే వారికి కావాల్సిన భూములను వారే స్వయంగా రైతులకు నచ్చ చెప్పి వారి పూర్తి ఆమోదంతోనే తమకు కావలసినంత భూములను తీసుకొని ఆయా భూముల్లో కంపెనీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీ కోసం ప్రభుత్వమే దగ్గరుండి అధికారులతో ఒత్తిడీ చేయించి రైతుల నుంచి బలవంతంగా భూములు ఇప్పించేందుకు ఒత్తిడీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా ,మక్తల్ టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు,మాగనూరు మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, కృష్ణారెడ్డి, ఈశ్వర్ యాదవ్, శివారెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

